క్లుప్తంగా

దామేగుంటలో ఫ్యామిలీ డాక్టర్



కొడవలూరు: మండలంలోని దామేగుంటలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని కొడవలూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. గ్రామంలో ఓపీని నిర్వహించి పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో ఆయన ఇంటికెళ్లి వైద్య పరీక్షలు చేశారు. ముగ్గురు గర్భిణుల ఇళ్లకెళ్లి వైద్య పరీక్షలు చేసి వైద్య సలహాలు, మందులను అందజేశారు. హెచ్‌వీ పద్మజ, ఏఎస్‌ఎం రమణమ్మ, హెచ్‌ఏ షఫీవుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

విశేషాలంకారంలో హనుమంతుడు



ముత్తుకూరు: ముత్తుకూరులోని వీరాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారు విశేషాలంకారంలో సోమవారం దర్శనమిచ్చారు. వివిధ పుష్పాలు, పత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఉభయకర్తలుగా రమేష్‌రెడ్డి, ప్రవీణ దంపతులు వ్యవహరించారు. భక్తులు విశేషంగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజావరోహణ



కొడవలూరు: స్థానిక దళితవాడలోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలను సోమవారం నిర్వహించారు. ధ్వజావరోహణను రాత్రి జరిపారు. కోలాట ప్రదర్శన, సంగీత కచేరీ ఎంతో ఆకట్టుకుంది. నిర్వాహక కమిటీ సభ్యులు రాధాకృష్ణ, వెంకీ, మురళి, రవి, ప్రసాద్, రాజేంద్ర, హరికృష్ణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కొడవలూరు: కొడవలూరులోని గిరిజన బాలుర గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ దేవసహాయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో తరగతిలోని 30 సీట్లను ఎస్టీలకు, మిగిలిన 10 సీట్లను ఇతరులకు కేటాయించనున్నామని చెప్పారు. నాలుగు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఖాళీగా ఉన్న 97 సీట్లను ఎస్టీలకే కేటాయించనున్నామని వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు కొడవలూరులోని గురుకులంలో దరఖాస్తులను ఈ నెల 30లోపు సమర్పించాలని కోరారు. వచ్చే నెల పదిన నెల్లూరు ఐటీడీఏ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో విద్యార్థులకు సీట్లను కేటాయించనున్నారని చెప్పారు.

సాంకేతిక లోపంతోనే విద్యుత్ సమస్యలు

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం రూరల్ పరిధిలోని ఇస్కపాళెంలో గల ఎస్సెస్ – 4 ట్రాన్స్‌ఫార్మర్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యతోనే విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ట్రాన్స్‌కో ఏఈ సురేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడారు. ఎస్సెస్ – 4 ట్రాన్స్‌ఫార్మర్‌లో ఏర్పడిన సమస్యతో అంతరాయం ఏర్పడిందని, దీన్ని పరిష్కరించి పునరుద్ధరించామని తెలిపారు. ఇదే ప్రాంతంలో మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే స్థలం లేకపోవడంతో ఏర్పాటు చేయలేకపోతున్నామన్నారు. ఎవరైనా స్థలాన్ని చూపగలిగితే మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

భూములివ్వాలని వినతి

పొదలకూరు: మండలంలోని ఆనాటికండ్రిక సర్వే నంబర్ 26లో ఉన్న ప్రభుత్వ భూమిని దళితులకు పంపిణీ చేయాలని సీపీఎం మండలాధ్యక్షుడు మనోహర్ కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రంగయ్య, పెంచలయ్య, సంపూర్ణమ్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి

నెల్లూరు(బారకాసు): ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్పందనలో అందిన అర్జీలకు నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలని సూచించారు. టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగాలకు సంబంధించిన స్పందన ఫిర్యాదులు రీ ఓపెన్ కావడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. సివిల్ సమస్యల పరిష్కారంలో జాగ్రత్తలు వహించాలని, న్యాయపరమైన అంశాలను కోర్టుల ద్వారా పరిష్కరించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో 23 మంది తమ సమస్యలను తెలియజేశారు.



అర్జీలను స్వీకరిస్తున్న వికాస్ మర్మత్

పర్యావరణాన్ని పరిరక్షించాలి

నెల్లూరు (అర్బన్): పర్యావరణాన్ని పరిరక్షించాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శేషయ్య పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై దొంతాలిలోని డంపింగ్ యార్డు సమీపంలో స్థానికులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చెట్లను నరకడాన్ని మానాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం స్థానికులకు బీపీ, షుగర్, తదితర పరీక్షలను వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భవానీ, నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శేషయ్య

చేతిరాతపై ఉచిత శిక్షణ

నెల్లూరు (టౌన్): చిన్నతనం నుంచే కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కృష్ణచైతన్య జూనియర్ కళాశాలలో ఫ్రీ హ్యాండ్ రైటింగ్ శిక్షణ శిబిరాన్ని అచరిత్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన ప్రారంభించారు. అన ంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు కృపాల్, సుధీర్‌నాయుడు, ఉపాధ్యాయ సంఘాల నేతలను సన్మానించారు. ఉపాధ్యాయ సంఘ నేతలు తిరుమలయ్య, రఘు, చెంచురామయ్య, రత్నశేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



చంద్రశేఖర్‌రెడ్డికి సన్మానం

బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నెల్లూరు(బారకాసు): గుప్తా పార్కు సమీపంలో నివసిస్తున్న సుమ లివర్, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ సభ్యులు వారింటికి వెళ్లి రూ.12500ను చెక్కు రూపంలో అందజేశారు. సొసైటీ వ్యవస్థాపకుడు రమేష్‌రాజు, అధ్యక్షుడు మునివెంకటసూర్య, సభ్యులు సాయిరెడ్డి, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.



స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీ

నెల్లూరు(అర్బన్): పలు ఆస్పత్రుల్లోని స్కానింగ్ కేంద్రాల్లో వైద్య శాఖ డెమో అధికారులు తనిఖీలను సోమవారం చేపట్టారు. నగరంలోని దీప్తి నర్సింగ్ హోమ్, కృష్ణా స్కాన్ సెంటర్, సాయి దీక్ష స్పెషాల్టీ క్లినిక్‌లను డెమో అధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ డెమో అధికారి కనకరత్నం, తదితరులు తనిఖీ చేశారు. పీసీ అండ్ పీఎన్డీటీ చట్టం మేరకు కేంద్రాలను నిర్వహిస్తున్నారాననే అంశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. వైద్యసేవలకు సంబంధించిన ధరల పట్టిక, పీసీ అండ్ పీఎన్డీటీ చట్టం అవగాహన పోస్టర్లను ఓపీ విభాగం, స్కానింగ్ కేంద్రాల్లో ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించారు.



సీసీ కెమెరాలపై అవగాహన అవసరం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): అపార్ట్‌మెంట్లు, పెద్ద ఇళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా యజమానులకు అవగాహన కల్పించాలని 14వ డివిజన్ కార్పొరేటర్ ప్రతాప్‌రెడ్డి కోరారు. డివిజన్లోని సచివాలయాన్ని సోమవారం సందర్శించిన ఆయన మహిళా పోలీసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ క్రైమ్, బెట్టింగ్ యాప్‌లతో సంభవించే దుష్ప్రభావాలపై వలంటీర్ల సాయంతో మహిళా పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు సుహాసిని, విజయశాంతి, పద్మావతిని అభినందించారు. సచివాలయ అడ్మిన్ దొరబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

ఘనంగా మదర్స్ డే

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ప్రపంచ తల్లుల దినోత్సవాన్ని నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో స్టేడియం మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువుర్ని సత్కరించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్రామిరెడ్డి, బలరామయ్యనాయుడు, అరుణాచలం, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుడి అనుమానాస్పద మృతి

నెల్లూరు(క్రైమ్): ముక్కు, నోటి నుంచి రక్తస్రావంతో వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారమ్ మూడుపై సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మృతుడు సుమారు 55 నుంచి 60 ఏళ్లలోపు వయస్సు కలిగి.. పసుపురంగు హాఫ్ హ్యాండ్స్ చొక్కా, కాషాయ రంగు లుంగీని ధరించి ఉన్నారు. విషయం తెలుసుకున్న రైల్వే ఎస్సై హరిచందన ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి వివరాలు లభ్యం కాలేదు. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి ఎస్సై కేసు నమోదు చేశారు. వృద్ధుడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నేత్రపర్వంగా వెంకటేశ్వరుడి కల్యాణం



పొదలకూరు: పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్లో కొలువైన శ్రీలక్ష్మి గోదా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణాన్ని నేత్రపర్వంగా సోమవారం నిర్వహించారు. గజ, హంసవాహనాలపై స్వామి, అమ్మవార్లు ఊరేగారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ కల్యాణాన్ని జరిపారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. దేవస్థాన నిర్వాహక కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్యానాయుడు, శ్రీనివాసులురెడ్డి, శ్యామ్‌ప్రసాద్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



తోటపల్లిగూడూరు: కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సెస్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత ఆల్తూరి గిరీష్‌రెడ్డి పేర్కొన్నారు. వీబీఆర్ పాఠశాలలో చదివిన భూమిక పదో తరగతి పరీక్షల్లో 572 మార్కులను సాధించారు. ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి మంజూష 462 మార్కులను సాధించడంతో పాపిరెడ్డిపాళెంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వీరిని సత్కరించారు. వీరికి రూ.ఐదు వేల చొప్పున నగదు పురస్కారాన్ని గిరీష్‌రెడ్డి అందజేశారు. విజయారెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సర్పంచ్ సుబ్బయ్య, పేడూరు సొసైటీ డైరెక్టర్ ఈశ్వరయ్య, వెంకటకృష్ణయ్య, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నెస్సార్ ట్రస్ట్ ద్వారా చేయూత



కోవూరు: స్థానిక సచివాలయ -2 పరిధిలో వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పలువురికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.1.5 లక్షల ఆర్థిక చేయూతనందించారు. నూర్జహాన్‌కు రూ.పది వేలు, వలంటీర్లు జగన్మోహన్, నాగజ్యోతికి రూ.20 వేల చొప్పున, వెలుగు సుప్రజకు రూ.40 వేలు, ధనుష్‌కుమార్, తన్విశ్రీ, సుమకు రూ.20 వేల చొప్పున ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలూ కష్టపడి ఇటీవల మరణించిన పడుగుపాడుకు చెందిన అన్నూ భార్య మోహదీనాబేగానికి రూ.లక్షను ఇచ్చారు. డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, డీఎల్డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, పడుగుపాడు ఉపసర్పంచ్ అహమ్మద్, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ అభివృద్ధికి చర్యలు

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ అభివృద్ధికి అన్ని చర్యలు చేపడుతున్నామని చైర్‌పర్సన్ సుప్రజ పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో కౌన్సిలర్లతో సోమవారం నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడారు. నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇటీవల నిర్వహించారని, దీని ద్వారా విడుదల చేసిన సచివాలయ నిధులతో రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. 19 తీర్మానాలను ప్రతిపాదించగా, అన్నింటినీ ఆమోదించారు. కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల యాజమాన్యాలపై చర్యలకు వినతి

నెల్లూరు (టౌన్): వేసవి సెలవుల్లో తరగతులను నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ రూరల్ అధ్యక్షుడు సుకుమార్ కోరారు. ఈ మేరకు రూరల్ పరిధిలోని కళాశాలల్లో నిర్వహిస్తున్న తరగతులను సోమవారం అడ్డుకున్నారు. అనంతరం ఆర్‌ఐఓ వరప్రసాద్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్‌ఎఫ్‌ఐ రూరల్ నేతలు సిసింద్రీ, లోకేష్, సోనూ, శివ, సిద్ధూ, తదితరులు పాల్గొన్నారు.



అర్జీదారులకు ప్రత్యేక ఏర్పాట్లు

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లా నలుమూలల నుంచి స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులు వేసవి తాపానికి ఇబ్బందులు పడకుండా కలెక్టర్ హరినారాయణన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అర్జీదారులు ఎండ వేడిమితో ఇబ్బందులు పడకుండా తిక్కన ప్రాంగణంలో కుర్చీలను ఏర్పాటు చేశారు.



హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు

నెల్లూరు(మినీబైపాస్): ప్రతి వ్యక్తికీ సహాయ సహకారాలను అందిస్తామని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రెసిడెంట్ యేసురత్నం పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీని కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వైస్ ప్రెసిడెంట్ రెహ్మాన్, సెక్రటరీ యేసురత్నం, జాయింట్ సెక్రటరీ చంద్రకుమార్, ట్రెజరర్ చంద్రశేఖర్, ఈసీ మెంబర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



'కస్తూరిదేవి'లో కట్టడాల కూల్చివేత

నెల్లూరు (టౌన్): దర్గామిట్టలోని కస్తూరిదేవి విద్యాలయంలో కట్టడాల కూల్చివేత వివాదాస్పదంగా మారింది. కస్తూరిదేవి విద్యాలయంలోకి వెళ్లకుండా గేట్లను మూసేసి జేసీబీతో భవనాలను కూల్చేస్తున్నారంటూ పొణకా కనకమ్మ ఆశయ సాధన సమితి కన్వీనర్ సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. కస్తూరిదేవి విద్యాలయ ఆస్తుల విషయం కోర్టు పరిధిలో ఉందని, ఈ క్రమంలో ఎలాంటి భవన నిర్మాణాలు చేపట్టకూడదని చెప్పారు. కస్తూరిదేవి విద్యాలయ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడటమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వివరించారు. ఈ విషయమై కస్తూరిదేవి స్కూల్ ఏఓ నరేష్‌ను సంప్రదించగా.. విద్యాలయం సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తోందని చెప్పారు. విద్యను బలోపేతం చేసేందుకు అక్కడి పాత భవనాలను తొలగించి వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించి సీబీఎస్‌ఈ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. నుడా నుంచి అనుమతులు లభించాయని తెలిపారు.



'డీకేడబ్ల్యూ'లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

నెల్లూరు (టౌన్): నగరంలోని డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర అడ్మిషన్లను ప్రారంభించామని ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీలో ఇంగ్లిష్, తెలుగు మీడియం.. సీఈసీ, హెచ్‌ఈసీలో తెలుగు మీడియం ఉందని చెప్పారు. ఒక్కో గ్రూపులో 88 సీట్లు ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు ఒకేషనల్‌లో సీఎస్‌ఈ, ఎమ్మెల్టీ, ఎంపీహెచ్, సీజీటీ, బీ అండ్ ఆర్‌ఎం కోర్సులు ఉన్నాయని వివరించారు. ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు టీసీ, స్టడీ సర్టిఫికెట్ ఒరిజినల్, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మార్కుల జాబితా, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలను తీసుకురావాలని కోరారు. దరఖాస్తు కోసం డీకేడబ్ల్యూ కళాశాలను సంప్రదించాలన్నారు. వివరాలకు 94405 66570 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(దర్గామిట్ట): కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

భానుడి భగభగలు



నిర్మానుష్యమైన రోడ్డు

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో భానుడి భగభగలతో ప్రజలు సోమవారం విలవిల్లాడారు. అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో మూడు రోజుల పాటు తీవ్ర వడగాలులు ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఉదయం పది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రోడ్లు నిర్మానుష్యమయ్యాయి.

బ్రాహ్మణుల ఆత్మీయ అభినందన సభ నేడు

నెల్లూరు(బృందావనం): బ్రాహ్మణుల ఆత్మీయ అభినందన సభను నగరంలోని పురమందిరంలో మంగళవారం నిర్వహించనున్నామని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న బ్రాహ్మణ ప్రముఖులకు పురస్కారాలను అందజేయనున్నామని చెప్పారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఈ - కేవైసీ గడువు పొడిగింపు

నెల్లూరు(బృందావనం): రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల ఈ – కేవైసీ గడువును ఈ నెల 20 వరకు పొడిగించారని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌస్, మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్లు 21,700 మందికి గానూ ఇప్పటి వరకు 12,600 మందే ఈ – కేవైసీని చేయించుకున్నారని చెప్పారు. మిగిలిన వారు త్వరితగతిన చేయించుకోవాలని కోరారు.

క్రైమ్ కార్నర్

యువకుడిపై దాడి

నెల్లూరు(క్రైమ్): ప్రేమ వ్యవహార నేపథ్యంలో ఓ యువకుడిపై యువతి సోదరులు దాడి చేసిన ఘటనపై అట్రాసిటీ కేసును సంతపేట పోలీసులు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. కపాడిపాళేనికి చెందిన గణేష్‌బాబు సంతపేటలోని ఓ ప్రైవేట్ స్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. అక్కడ ఓ యువతితో ప్రేమలో పడ్డారు. విషయం తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు ఆమెకు మరొకరితో వివాహం చేశారు. కొద్ది రోజులుగా తిరిగి యువతితో ఫోన్లో మాట్లాడసాగారు. విషయం తెలుసుకున్న యువతి సోదరులు, వారి స్నేహితుడు.. గణేష్‌బాబుపై దాడి చేసి గాయపర్చారు. ఈ మేరకు పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు.

లాడ్జిపై దాడులు

నెల్లూరు(క్రైమ్): బాలాజీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ లాడ్జిలో వ్యభిచారం జరుగుతోందనే సమాచారం నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డికి సోమవారం అందింది. ఆయన పర్యవేక్షణలో లాడ్జిపై బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ రాములునాయక్, డీఎస్పీ ఐడీ పార్టీ సిబ్బంది సాగర్, మణి దాడి చేశారు. సెక్స్ వర్కర్‌తో పాటు విటుడ్ని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

'రెయిన్‌బో' విద్యార్థులకు అభినందన

నెల్లూరు రూరల్: కలివెలపాళెంలోని రెయిన్‌బో సీబీఎస్‌ఈ స్కూల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు అభినందన సభను నిర్వహించారు. జిల్లా స్థాయిలో 500 మార్కులకు 492 సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన అక్మల్, 486 మార్కులు సాధించిన వెంకటశ్రీనివాస్, 485 సాధించిన హరిబాబు, జయవర్ధన్‌రెడ్డిని నిర్వాహకులు అభినందించారు. స్కూల్ డైరెక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ గోపకుమార్, వైస్ ప్రిన్సిపల్స్ అరుణా స్వయంప్రభ, సురేఖారెడ్డి, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

